ఆంధ్రభూమి వివిధ వార్షికం 1966

ఆదివారం 17-7-1966

'మరు'మరీచికలు

"ఈ వాడు గులాబిపూవు పూసిన గులాబిమొక్క రేపూ గులాబి పూవే పూస్తుంది. కాని జీవితం అలా కాదు! అంటారు రచయితలు తనకేమో అలాగే అనిపిస్తోంది. మరి అయినా మానవత్వం లేదు. మారుచూలాలు దూరం... కాని మార్పు ఏమిటి?..... ఎలాంటిదది?...

పూలబాటను నిడచి ముళ్ళ దారిలో నడవాలని ఎవరికైనా వా ఉంటుందా?... నవ్వుల పువ్వుల్ని గురిపించిన వారికే కన్నీటిధారల బరిపించాలని ఎవరైనా కోరుకోరా?... ఏమో! బ్రతుకంతా కోసమని ఏ మూర్ఖులైనా చేసే వాళ్ళుంటే ఉండొచ్చు!... అయినా మూర్ఖత్వం ఒక్కొక్కసారి అవసరాన్నివ్వదూ!

నవ్వుకుంది సుమిత్ర నిర్మలాకాశంలో నక్షత్రాలు మినుకుమన్నట్లుగా తన జీవితం. అవ్యక్తమైన జీవనరాగం! అనంతానుభూతులు కలిసే మధుర స్మృతులు! అశయాదర్శాలు రూపు దాల్చుకొని మోహన విలాసాన్ని.

కథానిక

సౌందర్యలాస్యాన్ని వంచరించుకొన్నయ్ ఇంకా తనలో "తన కింకా వీలాకాలి" అనే ప్రశ్న ఉదయించలేదు. అమ్మాయాలు పోరించిన మానవ జీవితం కర్మరహితంగానే నిలిచిపోతుందా?

...ఎవరివో వెక్కిళ్ళు విని వెనుదిరిగింది సుమిత్ర.

పక్కింటి ముఖం దాచుకుని ఏడుస్తున్నాడతడు. మతని నల్లని అత్యుచ్చదరమైన వడుకోంది పక్కింటి మీద. తనయిధరగ్రమైనవలికి వడికిపోతున్నట్లుగా ఊగుతోంది శరీరం. తెల్లని మాటు... రిస్టుబాండ్ నెక్ టై. అతనిదర్శ బాడ్యు..... నవ్య పంక్చ్యుర్ కృత్రిమ నుఖ చిహ్నాలు!.

మెల్లగా వేతిక మడచి ప్రక్కనపెట్టి "కర్టెన్"లో ముఖం తుడుచుకున్నాడు. నిశ్చరగా ఉండాలని దుఃఖాన్ని బలవంతంగా ఆపుతూ శూన్యంలోకి చూస్తున్నాడు.

"పూవా" రాటిన తరువాత ఆ పెకండుక్లాసు కంపార్టుమెంటులో నలుగురే మిగిలారు. సుమిత్ర, అయువకుడు, మరో ఇద్దరు అరవదంపతుల్లా ఉన్నారు. బొంబాయి చేరటానికి వల్లటి చీకటికరగిపోయి, తెల్లటి వెలుగుపరచుకుపోవాలి. అరవదంతులు నిద్రపోతున్నట్లున్నారు. యువకుడు ఆంధ్రుడిలాగా కనపడ్డా తనంతగా పట్టించుకోలేదు. రెండు గంటలనించి తదేకంగా ఏదో ఆలోచిస్తూ ఆకాశంలోంచి చూస్తోంది గతాల మధుర తలపుల చిత్రాల్ని.

అవునే జీవితంలో జానన్ని అమిత వింతానుభవంకొంటోంది. రత్నంలాంటి ఏడేళ్ళబ్బాయి. పుత్తడిబొమ్మలాంటి ఏడేళ్ళ అమ్మాయి. అన్నిటికీ అనుగుణమైన భర్త. సుఖవంతమైన సంసారం... జీవితంమండి జానించా పొందవలసినదే సున్నా ఉందా!" అంటే తనకేమీ కన్పించలేదు. కోరదగిన మార్పులు కూడా ఏమీ లేవు. గమ్యం చేరేవరకూ ఇలాగే సాగిపోవాలా?

అళలన్నీ తీరి ఏ వ్యావృత్తిలేని జీవితంలో మానవుడు మళ్ళీ ఏదో మార్పును ఆశించి కళ్లోలాన్ని తెచ్చుకుంటాడు. ఒడ్డుచేరిన తరువాత బావకు చుక్కాని ఉండాలా. లేదా? అన్నది పరిగా నిర్ణయించుకోలేదు. మానవుని ఆశలకు అంతంటూ ఉండదంటారు. పౌష్యవంతమైన జీవితంతోనూ సంతృప్తిపడి మానవుడు ఆకర్షణ్యుడు కాలేడు. నిరంతరంగా దేనికోసమో అన్వేషిస్తూనే ఉన్నాడు. సుమిత్రకపుడనిపించింది. తన హృదయం కూడా ఇంకా దేన్నో ఆశిస్తూ ఉండవచ్చు'నని. "తన అంతర్వపులోతును కాచే తెలుసుకోలేదు మానవుడు"న్నది సత్యమేమో!

యువకుని దుఃఖత్రవత తిరిగి వెక్కిళ్ళు తెప్పించింది. ఆలోచనలోంచి తేరుకొని అతన్ని జాలిగా చూచింది సుమిత్ర. తనింతవరకూ ఇతరుల కష్టాల్ని గాని, సుఖాల్ని గాని ఎప్పుడూ ఆలోచించలేదు. అందుకని తను అర్థంచేసుకోలేదనిపించారు! "మానవుని నిరపేక్షా జీవనము పరిస్థితుల్ని ఉపేక్షించేట్లు లేస్తుంది" ఈ సత్యమే తన జీవితాన్ని లోకపు. సమాజపు రాయిల్ని కూడా జాకకుండా నేసింది. తనముందు తప్పితే సమాజంలో లోకంలో ఒకవిధంగా తనకు ఆ నిత్యమనుకూలం లేదు.

నాతి శేళ్ళ అందమైన యువతుడు! మాటిమాటికి కన్నీటిని తుడుచుకుంటున్నాడు. అతనికిపుడు కన్నిస్తున్నది ప్రియురాలితో తన బాధ తప్పితే ఇంకేమి కాదు సుమిత్రకాతని పడ్డ తనవడెళ్ళ రవి పడ్డ లాగే ఉంది! అతని కన్ను లో మిలమిలా దెనీరు అత్యుష్టమైన ఆమె నవనీత వ్యాధ యాన్ని తిరిగించివేసింది ఆమె అంతరంగపు మాతృత్వాన్ని అతని వేదన తోమలంగా స్పృశించింది. విసురుగా వీచిన చిరుగాలిలా మెకళ్లల్లోని నీటిపొరల్ని కదిలించింది.

దగ్గరగానడచి అతని ప్రక్కగా కూర్చొని మెతని పిల్కు చీర చెగుతో కన్నీటిని ఒత్తి ది అశ్రుప్రవాహం చెలియికిట్టను చేరుకొంది! ఆమె వడిలో అతనితలని-ఆమె ఎడలో అతని దడదడ. ఆమెడెదం అతి మృదువుగా చలించింది! మృదుల మనోహర భావాలికి సుకుమార రూపచిత్రం! తన వజాన్ని అతని శరీరానికి గట్టిగా హత్తింది. ఏదో అపూర్వమైన మాధుర్యానుభూతి

"మీరు....."

లేచి ఆమె ముఖంలోకి అతి ప్రేమగా చూశాడు. ముఖంలోని నిజమును ద్విగుణీకృతంచేసే ఎర్రని కుంకుమ నిలా వాళ్ళపులవాటంలో స్నిగ్ధజ్యోత్స్నలవరచే చంద్రుడిలాగా ప్రకాశిస్తోంది ఆమె మెడలోని మాంగల్యం. పవిత్రత అతని కన్నుల్ని మూసేట్టు చేస్తోంది కాని...

ఆమె కన్నులు...అనురాగసక్తిమై, ప్రేమానక్తిమై కామాతురిమై మత్తుగా మోహనంగా బాలుకున్నాయి! అరుదాధారాలుతళతళలాడూ మనోహరంగా కదులాడుతున్నాయ్! కావుదేరినబుగ్గలు నిగనిగలాడూ అకలిగొన్నవాడికి ఆవిల్ పళ్ళలా ఉన్నాయ్. కంపార్టు మెంటులోని ఫాన్ గాలికి ఎగురుతూన్న ఆమె ముంగురులు ఆటనప్పుడులేక, చిన్న పిల్లగాన్ని కవ్విస్తున్నట్టుగాఉన్నాయ్. ఆమె వేదనిట్టూర్పులు యవ్వనపు పాలకు. దమ పొంగిన పొర్లేట్టుచెప్పున్నాయ్! ఆమె వక్షంలోని కదలిక, నున్నని గులాబిరంగు అతన్ని ఉన్నట్టుండి ఉన్మత్తుణ్ని చేశాయ్!

పిచ్చివాడిలాగా అతితమకంతో ఆమెను వ్యాదయానికి హత్తుకొని, పెదవులను గాఢంగా చుంబించాడు. జాపువుల్లో కదలకుండా బందించి చెవిలో కొరికేసినంత పనిచేశాడు. చిన్నపిల్లాడి చిరిపితనం చూసినట్టుగా పకపకానవ్వి విడిపించుకొంది సుమిత్ర.

చెంపలు తుడుచుకొని కోపం నటిస్తూ "ఏయ్!.....పిగ్గులేదూ!..... ఎవరనుకున్నావ్ నన్ను?" అంది. ఇంతదాకా మతి మరపుతో పారిపోయిన సిగ్గు ఇపుడతని తలని క్రిందకి దించింది.

కలలా నవ్వింది సుమిత్ర. చటుక్కున అతని ముఖాన్ని తన వజాని కదిమి శిక్షాన్ని ముద్దిడుకొంది. వెంటనే వెనక్కి చెట్టి కంపార్టుమెంటు కటికిదగ్గర నుంచొని బయటకు చూస్తోంది నలాలో తిప్పతరమైన ఏదో ప్రకంపన, ట్రెయిన్ అతివేగంగా, నిశ్చలంగా పాగిపోతోంది, ప్రతిక్రియగా గాలి రివ్వున వీస్తూ వేడుంది కెలిఫోను స్తంభాలు, చెట్టూ దాటుకుపోతూనే ఉన్నాయ్! మానవుడు మాత్రం ఎన్నడూ తన ఆశను తృప్తిపరచలేక పోతున్నాడు. కోరికల్ని దాటలేక పోతున్నాడు. ఎన్ని దాటిపోయినాయో! ఈ స్తంభాలు ఇంకా ఎన్నో! ముమ్ముందు.

కలియని ఇనుపజాలెమిదే రైలు ప్రయాణం మనిషి. జీవితయానమూ అంతే! స్త్రీ పురుషుల మనసులూ. మన సత్యాలూ ఎప్పుడూ కలియవు. శాశ్వతంగా కలిపే ప్రమాదం వారిని నంధించి. బంధించేది ఈ జీవితమనే రైలే అది లేనివాడు వారికి పంజరమే లేదు.

సుమిత్ర కపుడు అరిగినదంతా చిన్న పిల్లల ఆటలా గనిపించింది. ఆ తన పవర్తన జ్ఞప్తికివచ్చి తనలో జాలి నవ్వుకొంది. వెనుదిరిగి అతన్ని చూశాలనుకొంది. కాని...అతని రెండు చేతులు తన చెంపల్ని మృదువుగా నిమురుతూనే ఉన్నాయ్! సుమిత్ర మనస్సెందుకో అనందంగా నవ్వింది. ఈ స్పర్శలోనే కాళ్ళ తంగా కన్నుమూయాలనేంత వైరాగ్యం కల్గింది. వెనుతిరిగి. అతని నివ్వ నిముదుతూ ఏదో మధురామృతాన్ని అతనిలో కెక్కించి తనూ అనుభవించింది. వికసించిన అతనికళ్ళలో ఏదో శాంతి! ముకుళించిన తన కళ్ళల్లో ఏదో శాంతి అయినా ఈ ప్రశాంతి విడువలేని మనిషుని చూసి తనలోపలో ప్రశాంతి అనుటలోనే ఏదోలేక శాంతి అనుటలోనే ఏదో ఉంటుంది. అశాంతిని విడువక తప్పదు. ప్రశాంతి అనుటలోనే ఏదో ఉంటుంది. అశాంతి అనుటలో ఏదో ఉంటుంది. ఆశను వదలనివాడు ఆధరలా పాదాలా పాదాలు చర్మంలో నిద్రపడుతోనే నిగిపోయారు. జాపి ప్లాట్ఫారంలో కెళ్ళాల్సాడతడు. ప్రయాణం...నిద్రతో పోగుపడ్డ అలసి కాలుకూని నిద్రపోయింది...ట్రెయిన్ తనని పాగిందో.....జీవితంలా ఎన్నిటనో పాటలేస్తూ పాగిపోతోంది ఎక్కడెక్కడో అగుతూ పోతోంది...

సుమిత్రకు కలిగినుకు డావే గమ్యం వచ్చింది.....కెలుగు మూగవోయి నిలిచింది అతనేవు తమను మోసుకొన్నవాడు కాదు కాదు కాదు పాపభూతులనైనా చూపు కుండా అ జాలిమరిచిపోయి ఎవరినవుల్లో వారు నడ్డారు బొమ్మలాగా అతడు తెప్పిన ట్టల్లాడేసి ది సుమిత్ర ధ్యేయంలేని మానవజీవితంలా పుష్పతిలో, దేనికైనా లొంగుతుం దేమో!

ఆమె అనుమతి లేకుండానే అతడు తన ఇంటికి తీసుకుపోయాడు. పట్టణంలోని చిత్రాలూ చిత్రపాలన్నీ వారం రోజులదాకా చూపాడు. ఒక రాటి రాత్రి.....

ముదిగొండ సాలగ్రామ

"సుమిత్రా!..... నీకు తెలుసు. నా పేరు మోహనకృష్ణ. చెప్పుకోదగ్గ ధనవంతుడ మే..... నా వివాహానికి ప్రయత్నాలుచేస్తూ, విజయవాడలో ఒక జమీందారు కూతురుందని. చూసి రమ్మనినంపాడు ...స్టేషన్లో అడుగు పెట్టగానే ఆంధ్రమీదఉన్న అభిమానమంతా చచ్చిపోయింది ఆంధ్ర నిజంగా మరిపోయింది నైతిక విలువలు నశించిపోయినాయనిపించింది .....

ఎవరో ఓ అమ్మాయి రైలుప్లేట్ఫారంలో నన్నుకలుసుకొంది.....అందంగా ఉంది. ఆకర్షణనిచి తిట్టుకోలేక పోయాను... వెంట తిరిగాను...ఏదో పెద్ద హోటల్లో ఉంచింది .....ఉన్నడబ్బు కూడా వుంగరాలమా దోచుకొని మాయమయింది.....మూడు రోజులు పడ్డించింది.....తాను తిరిగి రాకుండానే వాటిని పంపించింది ....వాటితో పాటు ఓ ఉత్తరం 'మీలాంటి రోడ్డుపైడ్ రోమియోలను పడ్డించడం ధాలా సరదా!" అని.....సుమిత్రా! నేను నిజంగా ఆమెను ప్రేమించాను..... ఆమె కన్నిస్తే పెళ్ళి చేసుకుదామనిపించింది.....అందుకే. ఇక జమీందారు గారింటికి వెళ్ళనేలేదు. తిరిగి బొంబాయికి వస్తున్నాను.....మీరు కన్పించారు..... మిమ్మల్ని ప్రేమించాలనిపించింది.....దాంతో "ప్రేమభ్రమ" అనిపించింది.....అయినా మిమ్మల్ని నేను విడవలేను.....విడిచి జీవించలేను పశ్చాత్తాపంగా ఆగింది మోహన్ కథనం.

ఇంతవరకూ ఈ కథ (కల్పిత కథ/నిజం!?) విందో లేదో కాని సుమిత్ర నిర్జీవంగా, నిర్భయంగా, జాలిగా చూస్తూ "పిచ్చి!" అంటూ ఇటు తిరిగింది.

సుమిత్రా! నీవు నాకు కావాలి... నా కన్నీటిని తుడిచే దివ్యకాంతి కావాలి! నన్ను విడిచి వెళ్ళవుకదూ!..... వెళ్ళకద్దు...నేను తరించలేను...చస్తాను! దీనంగా తడిచిన కళ్ళతో వేడుకున్నాడు మోహన్.

"ఏయ్! ఊర్కో అబ్బాయ్ అరవక ..... నిన్ను కడిచిపెట్టి వెళ్ళనుగాని ఇలారా!" అంది మోహన్ ఆమె ప్రక్కన భయం భయంగా కూర్చున్నాడు. సుమిత్ర మనుగుణ అతన్ని దగ్గరగా లాక్కుంది. అన్ని గట్టిగా హత్తుకుంటూ చెవిలో "నాకు నీవి లేదనుకున్నా నాశీలంలేదనుకున్నావా? నేను నీ కన్నా రెండు మూడేళ్ళు పెద్ద దాన్ని...నా కప్పుడే ఇద్దరు పిలలు... కాన్వెంటులో చదువుకుంటున్నారు... నా భర్త నీ కన్నా అందగాడు ధనవంతుడు. పెద్ద ఆఫీసర్ తెలుసా! ... చప్పున ఎవరైనా పెళ్ళిచేసుకో! బుద్ధిమంతుడిలాగా బ్రతుకు.....నేను లేవు వెళ్ళిపోతాను ..... ఇక్కడ నాకోస్మేహితురాలుంది. కలుసుకుంటాను, అంతే లేవటి దాకా నీకేంకా నాలో చెప్పు నేనిస్తాను." అంది అతని చేపని పెదవుల్తో రాస్తూ!

"సుమిత్రా! నా కసేమీ తెలియవు నాకు లేవటిదాకా నాదు. ఎల్లప్పుడికీ నీవే కావాలి! నిన్న విడవను. వెళ్ళనీను తెలుసా!" గట్టిగా బంధించాడు. "అబ్బా! వదులు! ..... వదులో, మా అబ్బాయి కదూ!" అంటూ సుమిత్ర అతన్ని జోకొడ్తూ కళు మూసింది. చిన్న పిల్లాన్ని ఓదార్చినట్టుగా ఉంది... మోహన్ వదలలేదు.....

సుమిత్ర ఆలోచిస్తోంది "నిజానికి నీతి, నిజాయితీల ప్రసక్తి తనకింతవరకు రాలేదు. తనిలా మోహన్ తో ప్రవర్తించినట్లు తెలిస్తే. సంఘం తనను పతితకులటనంటుంది ...

(మిగతా 8వ పేజీలో)

"అయ్యో అయ్యో ఆ బిడ్డ ఎత్తి కమ్మా దీంపు దీంపు" అత్తగారు కేక పెట్టింది. ఎత్తుతున్న బిడ్డ క్రింద పెట్టింది కోడలు. కడుపులోని పాపాయి చిరునవ్వునవ్వుకున్నాడు.

ఒసే అమ్మాయి, ఇంకాపెద్దదాన్ని బతుకుతున్నాగా? నిండు నెలల దానివి అ పనేమిటమ్మా. ఎవరన్నా చూశారంటే ఈ అత్తగారికేం పోయే కాలమొచ్చింది. ఆ కోడలుతో బిడ్డలు మోయిస్తోంది అనుకుంటారు"

అత్తగారి ప్రేమకు ముగ్ధురాలయింది సరోజ కోడలు దింపిన బిడ్డను తీసుకుని లోపలికి వెళ్ళిపోయింది సీతమ్మ.

కోడల్ని జాగ్రత్తగా గారాబం చేస్తున్నావే రామం చిన్నగా నవ్వుతూ అన్నాడు.

సరోజ చిరుకోపంగా చూసింది భర్త వైపు

"గారాబమేమిటోయ్? ఇంకా కోడలిని పుట్టినింటికి పంపడం మానేసి గారాబం చేస్తున్నామంటే ఏం బాగుంటుంది. వాళ్ళ అమ్మే అయితే ఇట్లా నిలబడనిస్తుందిటరా"

అవునవును నిజమే వాళ్ళమ్మయితే పట్టు పాన్పులమీద పడుకోబెట్టి, పల్లకీ మీద షికార్లు కొట్టిస్తుందికదూ!

మునిమునిసిగా నవ్వింది సీతమ్మ పెళ్ళి వాడు కూతురు అల్లుడూ పల్లకీలో ఊరేగాలని ఉబలాటపడింది పాపం సరోజ అల్లి మధ్య మధ్య రామం చెక్కిరించడానికి ఉపయోగిస్తూ ఉంటాడు

భర్తవైపు చురచురా చూసింది సరోజ "ఊ మరే రేపు మీ అమ్మాయికి మీ రెలా చూస్తారో చూస్తాను గా? మా వాళ్ళను అన్నట్లుగాదు" భర్తకి వినపడేట్టుగా అంది సరోజ.

"ఎవరికోసం రా! రేపు మనవడు పుట్టి మన వంశాన్ని ఉద్ధరించక్కర్లేదు. అయనగారిని ఇప్పటినుంచే కాస్త మంచి చేసుకోవద్దు "సీతమ్మ అందుకుంది.

"అయితే నీకు మనవడు కావాలా అమ్మా మనవరాలు అక్కర్లేదన్నమాట? కోడుకు ప్రశ్నకు సమాధానంగా చిన్నగా నవ్వింది సీతమ్మ కాగుంది మనవడనుకుంటే అది అడుగుతే కావలసింది ఏముంది? వీడుకొండలవాడిదయ అంటోంది అది నీదయ అనీ అమ్మకు తెలీదు. మరి అబ్బాయిగారికో. అమ్మాయిగారికో ఎవరికి ప్రసాదిస్తుందో" రహస్యంగా గుణిగాడు

"ఛీ ఛీ మరీను ఎప్పుడూ అధ్యాసేనా ఎవరో ఒకరు పుట్టక పంచెస్తారు? మీతో వాగ జాలికి వాకు టపికలేదు కాబు" లోపలికి వెళ్ళిపోయింది సరోజ.

ఉపారుగా ఈ లవేసుకుంటూ ఆ ఫీసుకి వెళ్ళడానికి రెడీ అయ్యాడు. రాలోయే కొడుకు స్మృతి పథంలో చిన్నారి చేతులు పెనవేస్తూ కదిలాడాడు.

సరోజ పావరానికి వచ్చి ఐదు నిళ్ళయినా ఒక్కసలు నెలా కంగళ పోవడం సీతమ్మకి బాధాకరంగానే ఉంది

"ఏవమ్మా మీ కోడలు ఉత్తమని పేరా? మొన్న చూసి నీళ్ళు పోసుకుందనుకున్నాను" ఎదురిటావిడ పరామర్శతో క్రుంగి పోయేది సీతమ్మ.

ఇంట్లో కలకలాడుతూ తిరిగే చిన్న పిల్లలు తిరగాలని కలలు కనేది. ఇంటికి వచ్చిన జ్యోతిష్కులని ఊరుకోపోనిచ్చేది కాదు. ఊళ్ళోకి ఎవరు వచ్చినా ప్రత్యేకంగా పిల్చుకు వచ్చేది. కాయెత్తులు కట్టించేది. గుళ్ళ చుట్టూ ప్రదక్షిణాలు చేయించింది.

"ఏమిటమ్మా ఈ దాదస్తం. పాత చింతకాయ పచ్చళ్ళన్ని అమలులోకి తీసుకు వస్తా నంటా వేమిటి? పోనీద్దూ పెదవ గొడవలు" విసుక్కునే వాడు రామం.

సీతమ్మ మనమ్మ చిప్పుకుమంది. అదే చిట్టా అట్లా అంటావు? ఏ పుట్టలో ఏ పాముందో? నీకేం కష్టంగా ఉంది? ఆడ వాళ్ళు ఆడవాళ్ళు ఏదో చేసుకుంటారు నీకెందుకు? అనేది.

మొత్తానికి ఏమయితే ఏం? రామం కూడా ఓ తండ్రి కాబోతున్నాడు; ఇదాలో రేపో కోడలు నిళ్ళు పోసుకుందని తెలిసిన రోజున సీతమ్మ ఆనందం వర్ణనాతీతం. ఇంటింటికీ ప్రత్యేకంగా చెప్పివచ్చింది. ఆ రోజునుంచి సరోజ మంచుకున్న తప్పే. కాస్త నడిచినా తప్పే

"అసలు అటువంటి వాళ్ళు పని ఎక్కువ చేయాలమ్మా. ఊరికే అట్లా కూర్చొబెడితే తిండైనా అరగాలా? వద్దా? రామం విసుక్కుపోవాడు.

పాపం! దానికి ఓపిక ఎక్కడుందిరా? నీరసంగా ఉండదూ? కాస్త బాల్లు రోజులు చేస్తే తరువాత అదే చేసుకుంటుంది" సీతమ్మ సమర్థించేది.

"ఊళ్ళో ఎవరికీ పిల్లలు పుట్టడం లేదు పెరగడంలేదు. ఒక్క నీ కోడలే ఓప లేనిది. చేయలేదిదీను."

కొడుకుతో మరి వాదించలేక వెళ్ళిపోయేది సీతమ్మ. సరోజకి ఏడో నెల వచ్చింది. పుట్టింటికి పంపడానికే నిళ్ళయిచుకుంది సీతమ్మ.

"పోనీలే కొలుచూలు కదరా? దానికి పుట్టింటికి వెళ్ళాలని ఉంటుందిగా. నేను కాపాలంలేం పురిటికి వెళ్ళోస్తాను" అంటూ కొడుక్కు చెప్పేది.

కాని సరోజ తల్లికి బయల్దేరదామనుకుంటుండగానే పెద్ద జబ్బుచేసింది రామం మామగారే వచ్చి పనుపుకుంకుమ ఇచ్చి వెళ్ళారు. సీతమ్మ తనే పేరంటం చేసింది.

తల్లి ఎట్లా గో లేవడంలేదుగదా ఎందుకు వెళ్ళడం" అంటూ అభ్యంతరం చెప్పింది సీతమ్మ. రామనాథాయగా ఉన్న సరోజ శరీరం తెలుపువన్నె తిరిగింది. కొద్దిగా-లావయింది కూడాను. మూడు నెలలు గిర్రునతిరిగి వచ్చాయి. సరోజకి నెలలు నిండాయి. సరోజ జారోజు సరోజ ప్రసవిస్తుందనే ఎదురు చూస్తోంది సీతమ్మ.

సరోజ అక్కయ్య అమధ్యఒకమాటు వచ్చి మొగనిల్లల్లో చొక్కాలు బాళ్ళ పిల్లలకి ఉంటే ఇచ్చి వెళ్ళింది. సరోజ స్నేహితురాలు ప్రత్యేకంగాఒకఉత్తరం వ్రాస్తూ అందులో చక్కని రెడీమేడ్ చొక్కా పంపించింది.

బతికలేకూళాలా?అందరికీఅబ్బాయి పుట్టాలనే కోరికగా ఉంది. ఇంకా పుట్టీ పుట్టకుండానే చొక్కాలన్నీ సంపాదిస్తున్నాడు. మనకి ఖర్చు తప్పుతుంది కదూ సరోజ స్నేహితురాలు పంపించిన చొక్కాని చూస్తూ అన్నాడు రామం.

ఆపో అటువంటి వేషాలు పంకుదావు బాబూ. నీకు తప్పకుండా అమ్మాయే పుడ్తుంది. నీకు మరింత ఖర్చవక పోతేనా పేరు అలిలే శాడు. పందెం వేస్తున్నట్లుగా అందిపరో ఆ పెలిలె ఇ

"అయితే పందెం కాయి. అబ్బాయి పుడ్తాడని నేనూ. అమ్మాయి పుడ్తుందని నువ్వూ" ఎవరు పందెం ఓడిపోతే వాళ్ళు ఒకరోజున మిగిలిన అందరికీ సినిమాకి తీసికెళ్లాలి మరి అ తకన్నా ఇంకా ఎక్కువ పెట్టడానికి నీ దగ్గర ఎక్కువ డబ్బు ఉండదుగా? మరి నువ్వేమంటావు?

కథానిక

అమ్మాయి పుట్టింది

సరోజ వెపు చూశాడు.

"మేం ఆ పందానికి రెడియే బాబా. అక్కయ్యకూడా వాపే మరి అత్తయ్య ఏ ముందో" లలిత అంది

మీ అక్కయ్య నీకంత సపోర్టు ఇవ్వగా లేంది. మా అమ్మనాకు సపోర్టు ఎందుకు ఇవ్వదూ? ఏమ్మా ఏ మంటావు?

"అనేందుకే ముందిరా అబ్బాయి. ఈ సారి మనకు అబ్బాయే పుడ్తాడు. మొన్న మనవూరి కాస్త్రీలుగారిని అడిగాను. అబ్బాయేపుడ్తాడు.మన పందెమే నెగ్గుతుంది"సీతమ్మకూడావరధాకివాళ్ళ పోట్లాటలో దిగింది.

"ఆ! వాకూ తెలుసు. అక్కయ్యకి అమ్మాయే పుడుంది. కాస్త్రీలుగారూ గీస్త్రీలుగారు జానకాసై గుర్తుచుకో బాబా" బలాలు చేసింది లలిత.

అడవ దడవ ఈ చిలిపి కజ్జాలు సాగుతూనే ఉన్నవే? అమ్మాయా? అబ్బాయా తెగని సమస్య

చూడటానికి వచ్చిన వాళ్ళందరూ "పండంటి కొడుకు పుడ్తాడంటే మండిపడేది లలిత.

"ఛీ ఛీ ఊళ్లో వాళ్ళందరికీ మన సంగతే కావాలి అబ్బాయి పుడితే వాళ్ళకేం కుకు? ఆ మ్మాయి పుడ్తే ఎందుకు? అబ్బాయి పిళ్ళకు పోయే టప్పుడు మూటలు కట్టకెడ్తాడేమో." లలిత కోపానికి నవ్వేది సీతమ్మ.

మనోక్కటి చానివి కాదంటే ఎట్లా గమ్మ అదిఉన్నవత్యమేఅడపిల్లపుట్టిదంటే మరోకళ్ళింటికి వెళ్తుందనే లెక్క వేసుకోవాలి వంశాన్ని ఉద్ధరించాలంటే మగపిల్లాడే పుటాలి. ఆడపిల్లకి ఆ పాళ్ళు ఎక్కడుంది"అనేది.

"అయ్యో, పాపం చూశావా? మీ జాతి ఆడవాళ్ళే కొడుకు పుట్టాలని దీవిస్తున్నారు. ఆడపిల్లలంటే నీ లాంటి గయ్యాళిలు ఉద్భవిస్తారనే భయం వాళ్లలో" మరింత ఉడికిస్తూ అనేవాడు రామం.

ఛీ జాత్యభిమానమైనా లేకుండా అంటారు. వాళ్ళు ఆడవాళ్ళుకాదూ? ఆడపిల్ల అంటే ఏమిటంత వాళ్ళ వాధ? వీళ్ళందరూ ఆడవాళ్ళు కాక మరేమిటి

అందులో నేనేదోయ్ ట్రిక్ ఆడపిల్లని పెంచాలంటే ఎంతకష్టం? మొగపిల్లాడికి రెండు చొక్కాలు కుట్టేదామంటే సరిపోతుంది. అబ్బె ఈ ఆడదెయ్యాలకి వది కుట్టించిన లేవని గోలే నాయన ఇక కాస్త పెద్దయితే అమ్మాయిగారికి చెవి ముక్కుల దగ్గరి మంచి అన్నీ దిగెయ్యాలి. అలంకారాలు పొమ్ములు చీరలు పావడ్లు. ఒకటి మిటి? మొఖం కోతి అయినా ఫాషన్ లలో నిసికారలను మించుతూ ఉంటారు ఇంకా అయిందనుకో చూస్తూ చూస్తూ ఉండగానే ఎదిగికూర్చుంటారు ఇక పెళ్ళిగొడవ. వరుడిని వెతుక్కుకోలేక కాళ్ళు బలపాలుకడతారు. ఇక వెతుక్కొచ్చాక కట్నాలగొడవ ఇంతమూట ఇచ్చి పంపాలి. మధ్యమధ్య అల్లుళ్ళకి స్వాగతపత్రాలు పీడుకోట్టూను"కొద్దిపాటి లెక్కరిచ్చాడు రామం.

నిజమే బాబా! నీలాంటి అల్లుళ్లుంటే మరి ఇన్ని బాధలు ఉండకపమువుకాలయి? ప్రబుద్ధులు దొరుకుతుంటారు. ఆడపిల్లకి కట్నాలంగారు కాని మొగాళ్ళ వదువుకి వేలు. వేలు పోయడంలా? లలిత పాయింట్ ఒకటి లాగింది.

అదిగాదండీ మరదలుగారూ! అబ్బాయికి వేలుపోసి చదివించిన తరువాత సంపాదించి పెడతాడు. మళ్ళీ పెళ్ళికట్నం చానవతట అదే తన్నుకుంటూ వస్తుంది. ఏదీ మీ ఆడవాళ్ళను అడిగేసి చూపమను. ఇప్పుడు మీరూ చదువుతూ బయల్దేరుతున్నారుగా? పోనీ చదివించామా అంటే వెంటనే పెళ్ళా అని గోలపెడతా రాయెను. ఈ అడదాని అమాయిత్యం ఇంతకాదయా అన్నారు పెద్దలు. ఏమంటావు? తగ్గి పల్లేనా?

ఆహా ఏమైనా పంపాదించి పెడ్తారు. లేపిపాటికి పెళ్లవగానే సంసారంఅంటూ వెళ్ళిపోతారు. పెడ్తాడని నిరుదేగాని ఆ లెక్కకిచూసే ఇంకా కొడుక్కుతెలివి పేమాభిమానాలు కూడుకి కేటంటాయి కూతురికి టికి వెళ్తే బాలుగు రోజులు ప్రేమగా అన్నమయినా లభిస్తుంది మరి అదే కొడుకుఇంటికి పోతే చీదరింపులు ఎక్కడోగాని అంతమయ్యగా ఏ జన్మ కొడుకు కలిసి ఉంటారో చెప్పుకోవాలే

ఆ! అదీ మంచి ప్రశ్నే వేశావు?

ఈ కొడుకు చేసుకునేదికూడా అదే జాతివేకదా! చూశావా? అక్కడ కూడా మీ జాతిలక్షణం గయ్యాళితనం పోగొట్టుకోకుండా మగాడ్ని కొంగుకు కట్టుకు తిరిగేగి. మొఖానికి అదరి అపాధ్యులు అందుకనే అడదెయ్యం అన్నారు. కాని మొగదెయ్యం అనలేదు మరి ఇంకా నువ్వేమంటావు? మీ జాతి గొప్పదనం మిగిలి ఉందా?

అలిత కోపం కట్టలు తెంచుకుంది. ఓడిపోతున్నందుకు మరే ఆడది లేకపోతే నువ్వెక్కడినుంచి పుట్టావయ్యా? పెద్ద లోడిగొప్పవుకు పోతావు. ఎట్లాగైనా ఆడదీ ఆడదే మొగవాడు మొగవాడే కాకపోతే ఈ

(మిగతా 4వ పేజీలో)

కన్నీళ్ళ సమృద్ధిలో ప్రగతి

సైకిలు తొక్కుకుంటూ పోతున్నారు పరశురామయ్యపంతులుగారుఅయన మనసంతా రకారకాల చింతలతో, వాటి వల్ల కలిగేవ్యధతో సతమతమైపోతోంది అయన మస్తిష్కంలో అనేకఆలోచనలు సముద్రంలోని అలల్లా లేచి ముందుకు వెట్టుకు వస్తున్నాయి. ఆ ఆలోచనల అలల్లపై మంచి పుంజాను పుంజాలుగా అనేక ప్రశ్నలు బుద్బుదాల్లా పుట్టుకొస్తున్నాయి.

"ఏమిటో చేటి సంఘంలో పామాన్యుల బ్రతుకు మరింత భారంగాతయారౌతోంది. అందులోనూఉపాధ్యాయుల బ్రతుకు మరింత అధ్వాన్నంగా తయారైంది చేతికొచ్చే జీతం చాలదు.మరొ ట్యూషను ఎక్కువ చెబుదామాపిల్లేదు. కలవారి సంపాదనకుకళ్లెలై నావేయలేక పోతున్నారు. గాని, పంతుల్లపై సంపాదనకు మాత్రం పగ్గాలు మహా జాగా బిగించి పెట్టారు ప్రతి పనుపురా విపరీతమైన విధంగా పెరిగిపోతుంది. మంచి నూనె ధరఒక్క సంవత్సరంలో మూడు రెట్లయింది. ఇపా కొబ్బరినూనె ధర అత్యధిక ధరను అందుకుంటోంది. కిలో చింతపండు ఎప్పుడో రెండురూపాయల్ని మించింది. నియ్యదరరూపాయి వద్దకు చేరుకుంటోంది. చివరకు పామాన్యులు చింతపండు వారుక్కూడా నోచుకొని పరిస్థితులు వస్తున్నాయి.

ఈ ఆరిక ధరల పుణ్యమా అంటూ యింట్లో పోట్లాటలుకూడాఎక్కువౌతున్నాయి. మొన్న పొరుగింటి పైపిస్టు పుల్లయ్య బారుశాలిపుల్లో కాస్త మంచి నూనె ఎక్కువ వేసినందుకు పెళ్లాన్ని పిల్లాన్ని రావ చితకొట్టాడట! పక్కింటి శాంతయ్య గుమాస్తా మంచినూనె లేకుండా కూరల్ని వండమనిజ్ఞాపించాడట అర్థాంగిని! అదెలా పార్యుమోకుం దని అమెగారు ఎదురు ప్రశ్న వేస్తే దాంతంతా హూణం చేసి వేశాడట ఆ పక్కబుద్ధుడు. అత్త మీదకోపం దుత్త మీద చూపించినట్టుగా పురాది అంటూఅత్తలని నాళ్ళను పదిలి పెట్టిఅనాయకుల్ని పిడిస్తున్నారు. ఈ దేశంలో యిలా జాగ్రపడేసుటుంటా లెన్నో!

ఏదెలా వున్నా యీ దేశంలో నిజాయితీకు మాత్రం కొదవ లేదు. దేశభక్తులతో కాటు, దేశద్రోహులుకూడా అందరికంటే అతి మిన్నగా కాటిని కపేసి పదే పల్ల

పోలసన్స్
అగ్రగణ్యం

సువాసనలో • రుచిలో • రంగులో

యూనియన్ బ్యాంకు
ప్రజలకు సహాయపడును

అంటే
మీరు

మీకు సమీపంలో యూనియన్ బ్యాంక్ యొక్క బ్రాంచ్ వుండవచ్చును. అందులో మేము మీకు స్నేహపూర్వకంగా — కరెంట్ అకౌంట్, సేవింగ్స్ అకౌంట్, క్యూములేటివ్ డిపాజిట్ అకౌంట్ మరియు సేవ్ డిపాజిట్ వాల్ట్ల ప్రత్యేకమైన బ్యాంకింగ్ సేవను చేస్తాము.

యూనియన్ బ్యాంక్ యొక్క బ్రాంచ్:

* ట్రంక్ రోడ్ వద్ద, గుంటూరు
* సిద్ధియంబర్ బజార్, హైదరాబాద్
* రామ్‌గోపాల్ పేటి, విజయవాడ
* రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్
* మెయిన్‌రోడ్, విశాఖపట్నం
* గౌతమ్‌రోడ్, నిజామాబాద్

మీకు అతి సమీపమందున్న బ్రాంచికి వెళ్లండి.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
కేంద్ర కార్యాలయం: 66/80 అపోలో స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి-1.
దేశమంతటా బ్రాంచీలు

అన్ని బ్యాంకులు డబ్బుతో వ్యవహరిస్తాయి
మేము ప్రజలతో కూడా వ్యవహరిస్తాము

మనసికి అన్నివిధాలా తగినది

మాంసాహారమా? శాకాహారమా?

మన భారతదేశంలో ఆహారం గూర్చి అనేకమంది వ్యక్తులకు భిన్న విభిన్నాభిప్రాయాలు వున్నాయి. ప్రపంచంలో ఏవిధి సమర్థవంతంగా నిర్వహించాలన్నా శక్తిసామర్థ్యాలు వుండాలి. శక్తిలేనివాడు, కొరగానివాడు అట్టి శక్తిని పెంపొందించ దేమకొనాలంటే మనం నిత్యం తీసుకునే ఆహారంలో మాంసం, చేపలు, కోడిగ్రుడ్లు తప్పని సరిగా వుండాలని వాదించేవారు. కొందరు మాంసాహారంవల్ల అధికతగల శక్తి శాకాహారం మత్తుమకట్టించి మతిని చెరచి వివేకాన్ని భ్రష్టపరిస్తే ఆహార శుద్ధి సత్వ శుద్ధి అన్నట్లు శాకాహారం నుండి సమకూరే శక్తి మనకు అన్నలకు ఆనందాన్ని బహుముఖ ప్రయోజనాన్ని కలిగించి అనేక ఉత్తమోత్తమ కార్యాలను నిర్వహించగల నేర్పరితనాన్ని చివేశాన్ని కల్గిస్తుందని కొందరు వాదించు వారిని మనం చూస్తున్నాం. యింకా కొందరు మన రెండవది జీవితంలో మనకొనే ఆహారంలో మాంసం, శాకాదులు రెండూ మిశ్రితమైయుండాలని. అప్పుడు అదునిక విజ్ఞానశాస్త్రం (సైన్సు) చెప్పే సమీకృతాహారం కాగలదని ఆ ఆహార పదార్థాలను శాస్త్రరీత్యా కుతించిన వారే మన మెట్టరోగాలకు లోనగక జీవిత పర్యంతం ఆరోగ్యవంతులుగా మనగలమని వాదించేవారుకూడా మనలో లేకపోలేదు. ఒకదానికొకటి సరిపడని పై మూడురకాల భిన్న విభిన్నాభిప్రాయాలలో ఏది ప్రశస్తమైనది దేనిని ఆహారంగా స్వీకరించాలి. ఏది తీసుకొనకూడదు. ఆచేముఖ్యవిషయంపై మన పామాన్యం ఒక నిర్ణయానికి రావడం దుర్ఘటమే అని చెప్పవచ్చు. ఏలనంటే పై మూడురకాలుగా వేరువేరు అభిప్రాయాలను వ్యక్తపరిచేవారు తెలివైనవారే బాగా చదువుకొన్న విద్యావంతులే అట్టి తటి ఎవరి అభిప్రాయాలు సమంచితమైనవని సాధారణ జనులు గుర్తించకల్గడం అత్యంతసాధ్యమయ్యే పనికాదు.

ఈ విషయంలో మనం జీవించి ఉంటే రోజూ ఎంతో కొంత ఆహారాన్ని మనం విధిగా తీసుకొని తీరాలి. ఆహారం మనకేది సమకూడ తీసుకోకుండా కేవలం వాయుభక్షణమీదే జీవితాలు గడిపే తపోమునుల కాలంకాదు ఇది. ప్రతి వ్యక్తికి తప్పనిసరిగా కావలసిన జీవితావసర వస్తువులలో ఆహారానికి ప్రథమ స్థానం యివ్వకతప్పదు. ఆ తర్వాత వే వస్త్రంగాని యింకే వస్తువుగాని తిండి లభిగికే కడ కిందోయ్. కడకల లాడెను మనిషోయ అను మహాకవి గురజాడ అప్పారావుగారన్నారంటే అది త్రోసివేయ వీలులేనిది కాబట్టియే. తినటకు జీవించవద్దుగాని జీవించటకు గాను తినండని మన పెద్దలు వివేకి విద్వాంసులు కూడా ఎంతగట్టిగా ప్రబోధిస్తూ వచ్చినా మనలో పెక్కుమంది తినుటకే జీవించు చున్నామన్నట్లుగా వింటున్నామనేది అందరెరిగిన బహిరంగ సత్యం.

మన భారతదేశంవంటి దేశీయుల కావలసిందేమంటే స్వాతంత్ర్యం పొందినతర్వాతనేర్పడిన మన జాతీయ ప్రభుత్వం ప్రజలఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచాలని తీవ్రంగా ప్రయత్నిస్తూనే యున్నది. మన దేశ నాయకులు మంత్రులుగా అధికారం స్వీకరించిన వాటినుండి తమ దేశప్రజలకు పుష్టికరమైన ఆహారం అందజేయాలని, బాబాటి ఆహార సమస్య క్లిష్ట సమస్యగా పరిణమించే ప్రమాద పరిస్థితి కలుగకుండా ముందుగానే తీసుకోదగిన అన్నిచర్యలు సత్వరం గైకొనాలని వేడికై బహిరంగ ఉపన్యాసాలు, ప్రబోధాలు చేస్తూనే యున్నారు. పెద్దలూ, శాస్త్రి, ఇందిరగార్లు ప్రధాన మంత్రులుగా వ్యవహరిస్తూ వైప్రజలకు పదేపదేచేసేబాబాహారసమస్యపరిష్కరించబడకపోతే పరిక్షా బాబాటికి అందోళన కలిగించే ఉగ్రరూపాన్ని ధరిస్తూనే యున్నది. ప్రస్తుత పాలకవర్గానికి యిదొక సవాలుగా తయారైంది ఈ సవాలును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం యింతవరకు అవలంబిస్తూ వచ్చిన విధానాలలో గల లోపాలు ప్రధానంగా సమస్యను మరింతగా జటిలంచేస్తూన్న [illegible] ప్రభుత్వం గుర్తించి లోపాలను సవరించుకొనక డానికి తనవంతైన కుంటెలుకు మూడేళ్ళు అనే రీతిలో తమఅవకతవక విధానాలను సమీక్షించుకొనడం మిగుల గర్హణీయం. అన్నముకుబదులు మాంసమే పూర్తిగా తినేటి ఆహారసమస్య తీరుతుందని చేటి కొందరి మంత్రుల బుర్రలలో ఈ గట్టి అభిప్రాయం ఏర్పడినందున ఆహారపాటు అభిప్రాయాన్ని ప్రతిఘటించేందుకుగాను ప్రభుత్వంపై కొంత సమర్థనియుట వాకు తప్పలేదు. అది తప్పుకూడా కాదను కుంటాను.

మాంసాహారాన్నియితోధికంగా ప్రజలు తినేటట్లు చేయాలని ప్రస్తుత ప్రభుత్వపు ప్రగాఢమైన అభిలాష ఎందరో శాకాహారులు వుంటున్నా మాంసంధర యిప్పటికే పెరిగితే ప్రజలందరు అదే ఆహారాన్ని తీసుకొనటకు అలవాటుపడే పక్షంలో వాటిధరఎంతగా పెరుగుతుంది? జనసామాన్యం అంత పెద్ద ధర పెట్టి మాంసాన్ని కొనగలదా? దీనికి ప్రభుత్వం తరపున వకాల్తా పుచుకున్న కొందరు పెద్దలు చెప్పేదేమిటంటే ప్రజలందరకు అందు బాటులో యుండేదిగనుక కోళ్ళ పరిశ్రమలు, మత్స్య పరిశ్రమలు ప్రభుత్వపు స్థాయిలో పెంపొంది చుటకు కొన్ని వందలకోట్లు వినియోగించబడు చున్నాయని. అన్నింకోరే ప్రజలు మాంసంతో ఆకలితీర్చుకొనడం సక్రమమైనదా? అసలు ఆరోగ్యశాస్త్ర రీత్యా మానవుడు మాంసం తీసుకొనడం అవసరమా కాదా అనే అంశపై సరియైన నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయమే వ్యాసంయొక్క ముఖ్యోద్దేశ్యం.

జన్మతః మానవుడు మాంసాహారి కాడు. పుట్టి పుట్టడంతోనే మొట మొదటగా అతను తాగేది తన తల్లి యొక్క మృదు మధురమైన స్తన్యం ఒక సంవత్సరంవరకు అపాలే అతనికి పుష్టినిచ్చేయిస్తూ వసిపాపపెంపుదలకు తోడ్పడుతుంది. ఆ పిమ్మట క్రమేపీ పెరుగుతున్నకొద్దీ ఆహారపు అలవాట్లు క్రమంగా మారుతు టాయి. సర్వసాధారణంగా తలిదండ్రులు మాంసాహారులైతే అబ్బాయికూడా మాంసాహారి అవుతాడు. తలిదండ్రులు శాకాహారులైతే శాకాహారులుగా వర్ధిల్లుతారు. మాంసాహారి అయినా ఎప్పుడు సమాత్రం శాకాహారం తీసుకొనకుండా పూర్తిగా మాంసాహారంపై వేసి ఆధారపడటమన భారతదేశపు శీతోష్ణ పరిస్థితులదృష్ట్యా జరుగదు. మాంసం అవశేషమైనా ముట్టకలదా యావజ్జీవితం కేవలంశాకాహారంపైనే జీవించగలగడం సుసాధ్యమే. అదిఏంగా మన దేశంలో పూర్వకాలంనుండి ఎందరో వేలాదిమంది వ్యక్తులు జీవిస్తూ వచ్చారు. నైజాదేశంలోని ప్రఖ్యాత సత్యవేత్త లాఉత్సే దిపాటిక్ వరల్డ్ బైబిల్ అనే మహాగ్రంథం 8వ పేజీలో "సృష్టిప్రారంభంలో మానవులుపశువధ్యాదులలోకలిసి జీవించేవారు. సృష్టి అంతా ఒకటే. మనుష్యులలో మంచి చెడ్డ అనే భేదభావం అప్పట్లో ఏమీ వుండేదికాదు. అందరు నిరక్షరకుక్షులు. కనుక సేవుద్యాశాస్త్రాలు టూ వారు తిరిగేవారుకారు. పాపభూయిష్ఠమైన కోరికలు వారికి కలిగేనివారు. సంపూర్ణంగా మానవత్వంతో మూర్తీభవించి యుండేవారు. "హో-హూమా" రోజులలో మానవులు ఏమీ పనిపాటలు చేసేవారుకారు. ప్రకృతి ప్రదత్తమైన స్వాభావిక ఆహారంతోనే జీవించుచు ఆనందించేవారు." అని వ్రాశారు.

క్రిస్టియనుల ప్రామాణిక గ్రంథం బైబిల్‌లో కూడా యీ విషయాన్నే సమర్థిస్తూ యిట్లు వ్రాయబడింది." ఒక తోటలో ఆదామ్, హవ్వా లనే ఆదివ్యక్తులు పండ్లను తింటూ ఆనందమయమైన జీవితం గడిపేవారు. పాపపుణ్యాలనే వృక్షముల ఫలములను భుజించనంతవరకు వారు సుఖంగానే జీవించిరి వారి సంతానం కూడా సుఖంగానే యుండేది.

ఆది మానవుడు వృక్షముల శీతల ఛాయ, కీద మధుర ఫలాన్ని తాగుచూ మధుర ఫలాలను భక్షిస్తూ సుఖమయ జీవితం గడపినట్లు మహాభారతాల్లోకూడా పేర్కొన్నారు వృక్షముల ఉనికి 120 లక్షల సంవత్సరముల క్రితంనుండి వున్నట్లు రూఢి అయితే మానవజీవిత అస్తిత్వం కేవలం 60 లక్షల సంవత్సరములనుండి యున్నట్లు "ది డిక్షనరి ఆఫ్ కల్చర్" అనే గ్రంథం మొదటి పేజీలో వ్రాయబడి వున్నది కనుకనే ప్రాచీనకాలపు సంస్కృతి సభ్యత వృక్షాలతో ముడిపడి యున్నాయి. వృక్షముల ఉదారమైన పరోపకారం మీదనే వాటిలో మానవత్వం వికసించింది బాబిలోనియా, సిరియా ఈజిప్టు దేశాల ప్రజల విశ్వాసం మేమిటంటే అది మానవుడు వృక్షములనుండే ఉత్పన్నమైనాడని, దాలిని వారు "ఆదోన్" అని అంటుటారు. అది మానవుడు ఒక తోడేలు అనే అర్థాన్ని సూచిస్తుంది. ప్రాచీనకాలపు దృష్టాంతరములదృష్ట్యా పోరపాటు. ఆకాలి వేసేటప్పుడు భూమియందలి పండను భక్షించగలనని వేదావాన్ని అదిమానవుడు ఒక ప్రాచీనలో వ్యక్తిపరచినట్లు" సేక్రెడ్ బుక్స్ ఆఫ్ ది వరల్డ్" అనే గ్రంథంలోని 36 వ పేజీలో ఉల్లేఖించబడింది.

మానవుడు తన ప్రారంభ జీవితంలో పశువులను వేటాడి ఉదరపోషణ చేసుకున్నట్లు ప్రాచీన పురాణాత్మ పరిశోధనలు తెలుపలేదు. పశువులను చంపే పని ముట్లు పురోహిత్వంలో "అపో"శకు గొనబడలేదు. తుర్కిస్తాన్‌లో అనే చోట క్రీస్తుకు 8-10 వేల యేండ్ల క్రిందటి పురాతన సాంస్కృతి చిహ్నాలు దొరికినాయి. కాని అదుపింపాశస్త్రం ఒక్కటి కానరాదు ఫిలిస్థాన్‌లో తెరికో తెవెలాతగమ్యుల చోట్లను, భారత దేశంలో హరప్పా మహెంజోదారో చోట్లను త్రవ్వబడగా దొరికిన ప్రాచీనకాలపు వస్తువులు దాయమునుబట్టి ప్రాచీన మానవుడు పశువులపెంపకాన్ని నేర్చుకున్నట్లు రుజువగుచున్నది. అప్పట్లో భోజనపదార్థాలుగా గోధుమలు కొన్నవులున్నట్లు పైపరిశోధనలు తెలుపుతున్నాయి పవిత్రమైన శాస్త్రాలు దొరకలేదు. దీనిని ఆధారంగా తీసుకొనే ఇలియట్ స్మిత్ అనే లండన్ పురాతత్త్వ పరిశోధకుడు తమరచించిన "ఇవల్యూషన్ ఆఫ్ మేన్" అనేగ్రంథం 131వ పుటలో "వ్యవసాయ యుగం కంటె ముందు మానవుడు సుఖశాంతిగా జీవించేవాడు. ఆ కాలాన్ని స్వర్ణయుగమని పేర్కొనవచ్చు" అని వ్రాసాడు. సుమేరియా దేశంలో క్రీ. పూ. 3600 వందల క్రిందట ఒకవ్యాసంలో యిట్లా వ్రాయబడివున్నది. "సృష్ట్యాది"లో రొట్టె తయారుచేసుకొని తినడంగాని. బట్టలు కట్టుకొనడంగాని మానవుని కేమాత్రం తెలియరు. తన చేతుల వాహారంగా అవాటి మానవుడు భూమిమీద నడిచేవాడు. పోటితో గొట్టె మేకలవలె ఆకులను తినెలను తింటూ కాలువలలోనినీరు త్రాగుచూ కాలక్షేపం చేసేవాడు" ఈ విషయం "అవరీ ఎన్సైంట్ హిస్టరీ"లో అనేగ్రంథం 129-131 పేజీలలో స్పష్టం చేయబడింది.

భోజన విషయంలో మన జాతిపిత పూజ్య బాపూజీ అభిప్రాయమేమిటో తెలుసుకుందాం. ప్రొఫెసర్ జాన్ యున్ సాన్ (నైజా) గాంధీగారిని మొదటిసారి కలుసుకున్నప్పుడు మాటల సందర్భంలో మీరుశాకాహారులుఅవునా?" "కాదా?" అని నుహాళ్ళుడు అడిగాడు. ప్రొఫెసర్ యున్ సాన్ అంతవరకు పూర్తిగా శాకాహారి కాడు. అయితే గాంధీజీ ప్రశ్న చే ప్రభావితుడై ఎప్పుడూ శాకాహారమే తీసుకొనాలని నిశ్చయించుకున్నాడు. ఆహారం ఆరోగ్యం విషయాలలో గాంధీజీ ఎన్నో ప్రయోగాలు చేసాడు. తన అనుభవాలను ప్రపంచ ప్రజానీకపు దృష్టికి తీసుకవచ్చేందుకుబహిర్గతంచేసాడు. లోకాయుండి "ప్రకటింపబడిన "ఆరోగ్య దిగ్దర్శకం" 8వ పేజీలో యిట్లా వ్రాసాడు: "మనుష్యుని శరీరంనిర్మించినదానినిబట్టి చూస్తే మానవుడు శాకాహారి అనే విషయం రూఢిగాగలదు. మాంసేతరమైన ఆకులు మొదలుగాగల పదార్థాలను తీసుకొనే కోతి మొదలైన ప్రాణుల శరీర రచనతో మానవశరీర రచన వాలావరకు పామీ వ్యం వున్నది మాంసాహారమే చేసేవారు పులులు, సింహాలు వంటి జంతువులకుగల కోరలుగల నలలాటు మానవులకులేవు ఈ పరిశోధ విషయాల్లో మనుష్యుడు మాంసాహారి కాడనే జీవియం ఋజువగుచున్నది. మనుష్యుడు సంచుటకు కావలసిన విటమినులన్నీ యడ్లలో విస్తారంగా యున్నట్లు రసాదన శాస్త్రజ్ఞులు ప్రయోగాలు చేసి నిరూపించారు"

యూరిస్, అమెరికా దేశాలలో కూడా శాకాహారం, ఫలాహారం విషయంలో అనేక ప్రయోగాలు చేయబడాయి. మనుష్యునకు సరిపోయిన సరియైన ఆహారం శాకాహారమే అనే నిర్ణయానికివచ్చాడు. "ఎవకు మూక్ మెంట్" యొక్క లక్షణాది అనుయాయులు మాంసాహారమును, సురాపానమును నిషేధించారు. కాఫీ టీ వంటి చేటి ఆలవు జనసామాన్యపు జాగ్రదుడు కూడా వారు చేయరు.

మాంసం భుజించుటవలన మన శరీరంపై దుష్ప్రభావం పడుతుంది. దంతి ముఖతు తోని కల్గిస్తుంది. వంతిశాతం పడుతుంది. కోధన కూడా ఎక్కువగా పెరుగుతుంది. కొరకగలవాడు ఒకవిధంగా రోగియే" అని సుప్రసిద్ధ డాక్టర్లు కిర్క్‌పాట్రిక్, హేగ్ వంటి వారు వ్రాసారు.

ప్రపంచంలో మహాపురుషులైనవారందరిలో అత్యధికంగా శాకాహారులే మనకు కనబడతారు.

"ఓ అగ్ని! నీ జ్వాలామయమైన ముఖంలో మాంసం భక్షకులను వుంచుకో" అని ఋగ్వేదంలో ఒక సూక్తియున్నది "మా హింస్యాత్ సర్వభూతాని" అనేచే "పాణినీ హింసించకండు పశువధ్ "అనేచే పశువులను రక్షించు అనే సూక్తులున్నాయి. అశ్వలాయన సూత్రంలో "హోమియంచ మాంసదర్శనం". కాత్యాయన సూత్రంలో "అహింసనీయే మాంస ప్రతిషేధ" అని అంటూ యజుర్వేదంలో సైతం మాంసం గైకొనకుండా కట్టుదిట్టం చేయబడింది మనువు కూడా తన స్మృతిలో శివ అధ్యాయం 48-51 శ్లోకాలలో ప్రాణులను హింసించనిదే మాంసాహారం లభించదుగాన మాంసం మానివేయుట శ్రేయస్కరమని నొక్కివక్కాణించాడు.

పంచమ వేదంగా ప్రసిద్ధిపడసిన "మహాభారతం" శాంతిపర్వంలో యీ క్రింది శ్లోకం గలదు:

"సురాం మత్స్యాన్ మధుమాంస
మాసవం కృసరౌదనమ్.
ధూర్తైః ప్రవర్తితం హ్యేతత్ నైతత్
వేదేషు కల్పితం"

గోవధముద్దుడుకూడా "పాపాణాశిపాలో అకశలం" అని ప్రాణి హత్యవల్ల ప్రజలకు క్షేమం ఏర్పడదనే భావాన్ని వ్యక్తం చేశారు. "మాంసాహారం మైత్రులు సేవించేదని ఉత్తమలైన అర్థులు దానిని వర్జించాలని మాంసాహారం దౌర్జన్యులు చేయకూడదని అంశావతారసూత్రంలో "బుద్ధుడు చెప్పినట్లు గలదు దీనినిబట్టి చూస్తే బుద్ధభగవానుడు పరిమాంసం తిన్నాడని చెప్పడం సరియైనది కాదు. "సూకరమద్దవ్" అనే పదానికి అనేక అర్థాలు వున్నా. మనకు అన్వయించే అర్థం తీసుకొనాలి. పంచ గోరసములతో తయారుకాబడిన కోమలమైన అన్నాన్ని కూడా మా "కరమద్దవ" అంటారు. బుద్ధుడు యిదేతీసుకొని వుండాలి.

భారతదేశపు ధర్మశాస్త్రములలోనే గాకుండా భారతేతర ధర్మశాస్త్రాలలో కూడా శాకాహారమునకే అత్యధిక ప్రాముఖ్యత యివ్వబడింది ఆయా దేశాలలో వెలకొల్పబడిన వివిధమతముల సంస్థాపకులు కన్ఫ్యూషస్, రాతత్స, బుద్ధస్, వంటివారు. శాకాహారులుగాయుండిరి హజరత్ మహమ్మద్ విషయంలో కూడా అతనివివరి జీవితంలో అతను ఆహారం రొట్టె, మేకపాలు మాత్రమే పవిత్రజీవితం కొనసాగించుటకు శాకాహారమే శ్రేష్ఠమైనదిగా ఇస్లాం మతంలో స్పష్టంచేయబడింది మక్కా మదీనా యాత్ర చేసేటప్పుడు ముస్లిమానులు అనిత్యప్రయోగంతో పాటు మాంసం, పాలు విడిచిపెట్టారు. ప్రాచీనకాలపు క్రైస్తవులు శాకాహారులుగా వేయుండిరి. ఈ అన్ని మతాల ధర్మగ్రంథాలలో అహింస, దయా సందేశం అత్యధికంగా ప్రతిధ్వనింపబడగా ఆయామత ప్రవక్తలు మాంసాహారులని ఎట్లా చెప్పగలరు? ఒక్కొక్క మత గ్రంథంలో ఆహారంగూర్చి ఎట్లా వివరించబడిందో చూడండి.

క్రైస్తవమతంలో:- "దౌరెట్ బాట్ కిల్" నీవు హత్య చేయవద్దు మోసెస్ ప్రతిపాదించిన 10 ఆజ్ఞలలో యిదొకటి "భూమిమందు ఉత్పన్నమైన ఫలములను భుజించినవాడే నిన్నవాంచేవాడుగావుద్యాత్ముడు" అని "సంతలూకా" వచనం.

చూడండి భూమిమీద పండే ప్రతి వృక్షమును మీకొరకు నేను ఏర్పాటు చేసాను. పండనిచ్చే వృక్షాలను ఏర్పాటు చేసాను, ఇదంతా మీ భోజన సామగ్రియే.....జెనిసిస్ 1-29 పశువులకు గడ్డిని వరులకు కూర మొక్కలను ఆయన (దేవుడు) మొలిపించివాడు.

104వ కీర్తనలోని 14వ వచనం ఇటలీదేశపు అస్సీసీవాడ్ ఫ్రాన్సిస్ దయతో మూర్తీభవించిన కారుణ్య మూర్తి. పశువులను చంపకండని అతనెంతగానో ప్రబోధించాడు. మాంసం తినుటకు సంత్ దానియేల్ మన బెబుళ్ళం దరి రాజు ఎన్నోవిధాలా కష్టాలు కలిగించాడు. అయినప్పటికి అతను మాంసం భుజించలేదు. ఫ్రాన్సుదేశపు మహాత్ముడు జులియస్ జీవితపు చివరిరోజులలో వెటకు స్వస్తిచెప్పి జీవరక్షణాప్రబోధం చేసాడు. మాంసాహారం తీసుకుపోరివాళ్ళు మాహాసమయంలో జలప్రళయంనుండి అరంభమైనట్లు బైబిల్ స్పష్టంచేస్తున్నది అయితా యదార్థమైన క్రైస్తవుడెన్నడూ మాంసం ముట్టడు. గొప్ప వ్యక్తి అయిన మేధూపేలహ జీవిత పర్యంతం శాకాహారిగానే యుండెను. నేడు కూడా టాల్‌స్టిస్టు ఫౌన్సిస్కాన్ స్వాడన్‌బోర్గ్, వెస్లీ మెథడిస్ట్ స్వేకర్స్‌వంటి అనేక క్రైస్తవ మతపాంప్రదాయాలవారు మాంసమును భుజించరు.

మహమ్మదీయమతం:- "ఈ భూమండలంలో మీవలె తమ ప్రాణములను పోషించని పశువధ్యాదులులేవు అంటే ప్రతి ప్రాణికి తన ప్రాణముంటే ఎంతో ప్రీతి."

కురాన్ 6-88 ఇతర ప్రాణులను రక్షించేవాడు సమస్తమానవసమాజాన్ని రక్షించినట్లే. కురాన్-5.

పారసీమతం:- "పశువులను, గొఱెలను యిత్యాది జంతువుల వెటనైహ నీతి శాస్త్రంగా పరించేవాడు అతని

(తొగతా రీక తీలో)

అమ్మాయి పుట్టింది

(8వ పేజీ తరువాయి)

దుమంలో కొన్ని చీడపురుగులు ఎదకో స్త్రీని అతకలికగా తిని పారేస్తాయి" ఉపన్యసించుకున్నట్లుగాఉంది. లలితస్వరం

ఇహ ఇంకా రెట్టి చదవ జాగుండదనుకున్నాడు రామం.

"నిజమే లలితా! ఎటా గైనా ఏమిటో అమ్మాయి పుడుతుందట్టే అంది అక్కడ కాళ్ళే ప్రేమ ఏంతేసాం? అందరూ నడిచే బాటలో మనూ నడవాలి కాబట్టి మనకి అబ్బాయేదే కావాలని కోరుకుంటాం మరి ఏమూ అబ్బాయిని ఉప్పుకున్నప్పేనా?

రామం అభిప్రాయం గ్రహించేసింది లలిత నన్ను ఒప్పించాలని చూస్తున్నటున్నావే ఏదీ ఏమైనా అమ్మాయ్ కావాలి" లలిత పెళ్ళగా అంది.

"అబ్బ పోనిండ్రా గొడవ. ఇక అన్నాలకి పదండి" సీతమ్మ హెచ్చరించ పుతో పులిస్టాప్ పడేది వారి వాగ్వాదానికి

అక్కయ్య ఈ సారి నీకు కూతురు పుటకపోతేచచ్చినా నీతో మాటాడను" లలిత కోపం అక్కయ్యమీదకు తిరిగేది

అటాగేలే మీ అక్కయ్యమకూతురు పుడితే నువ్వే సంతోషిస్తి చి పెళ్ళిపేరంటం చెద్దువుగాని పరేవా? రామంమళ్ళీ మొదలెట్టుకున్నే వాడు.

నీళ్ళాగ పిచ్చాపిచ్చాగాను తప్పకుండా అటాగేచేస్తాను" లలిత ఉక్రోషంగా వెళ్ళిపోయేది

కాదా! ఏమిటి అలోచిస్తున్నావే? అదిగో కాఫీతీసుకో" లలిత పిలుపుతో తేరుకున్నాడు రామం

కిగురుచేలి అయ్యో పైమయిపోయి దేగబగబా కాఫీగి చెప్పుకునుకుని బయలేరాడు.

* * * *

తనకోసం ఎవరో వచ్చారని తెలియగానే అఫీసుపైలు మూసివేసి వచ్చాడు. రామం లలిత నిలబడివుంది.

కాదా! అక్కయ్యని హాస్పటల్ లో చేర్చాలట అత్తయ్య కొందరగారమ్మాది

రామం మొఖం కళకళ లాడింది. అంతలో కంగారులో మలినమయింది.

"ఇదో ఇప్పుడే వస్తున్నాను. నువ్వు పద. నే సైకిల్ మీద వస్తాను"అఫీసరుని అడిగి వచ్చేశాడు రామం.

నర్సింగ్ హోమ్స్‌టలకి తీసుకళ్ళాడు. లేడీ డాక్టరు వచ్చి చూసి ఇంజక్షన్ ఇచ్చి వెళ్ళింది. నర్సుగారు నర్సింగ్ లోపలికి తీసుకెళ్ళిపోయారు. సీతమ్మకూడా లోపలికి వెళ్ళింది

ఇంకో మూడు గంటలలో పురుడు రావచ్చు నంటున్నారు. నువ్వు భోంచేసిరా. లలిత ఇంట్లో ఉందిగా" సీతమ్మ వచ్చి చెప్పింది

ఎచినంత వేగంగా బయలుదేరాడు రామం.

"లలితా! వాళ్ళు రాత్రి అబ్బాయి పుట్టేటట్టుగా కలవచ్చింది. గుర్తుచుకో మన వంతెం మళ్ళీ హాస్పటల్ కి బయలు దేరాడు రామం.

"కలలు కలలే అబ్బాయి లేదూ, రుబ్బురాయీలేదూ, అమ్మాయి పుడుతుంది" ఇంకో మూడు గంటల్లో తెలుస్తుందిగా"

లలితకూడా తలుపుకి తాళంవేసి వచ్చింది

నర్సోజ నొప్పులతో మెలికలు తిరిగి పోతోంది. జుట్టంతా రేగిపోయింది. ఎడుటి బాళ్ళను గమనించే స్థితిలో లేదు. సీతమ్మ పట్టుకోలేక అవస్థపడుతోంది.

నర్సోజ భాధను చూసేసరికి రామం కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి బయట కొచ్చేసి కూర్చున్నాడు. ఆడదై పాటుగానైతే పాటుకి ఎంత కష్టం? తల్లి కొక గండం. ఇంత కష్టపడి కన్నా ఎవరు ఎట్లా తయారవుతారో!అబ్బాయి అమ్మాయిలలో ఎవరా అని మరచి పోయాడు రామం. ఎవరో ఒకరు తొందరగా పుడితే బాగుండు. దైవానికి నమస్కరిస్తూనే ఉన్నాడు.

కొద్దిసేపు కూర్చుని హాస్పటల్ కి మళ్ళీ వచ్చాడు.

"మీరు లోపలికి వెళ్ళకూడదండీ. ఇక్కడ కూర్చోండి" నర్సు అడ్డగించింది లలిత అక్కడే కూర్చుని ఉంది. భయోద్వేగాలతో మాట్లాడలేకపోయింది. మౌనంగా తనకూడా అక్కడే కూర్చున్నాడు.

మొదటివాడు మొగపిలాడయితే పెద్ద కాలంలో చేతికివస్తాడు. ఈ ఆడపిల్లలతోలాభంలేదు. ఒకకుటుంబపు అక్రోశం

"అ మాటలొస్తే ఆడపిల్ల పెళ్ళికి పాయిం రాదుటండి" ఒకరి సలహా.

"అ వస్తుంది రాకేం. పదహారేళ్ళ కాకా అమ్మాయికి పని అంటే ఏమిటో తెలిదు. అప్పుడు చేర్చుకోవడ మొద లెడ్తే పెళ్ళయేవాటికి పూర్తవుతుంది. ఇక అత్తగారిలూ నిసారం లిడ్డలు. మనకిమిళ్ళి చేపేదేంలేదు" మరొకరి జవాబుతోకూడిన వెక్కిరింపు

ఏమిటో అందరికీఆడపిలలంటేఅలుసే అంతకన్నాచిత్రం ఏమిటంటే లోకంలో మూడుపాళ్ళు అందరికీ ఆడపిల్లలు పుట్టకుండామానేడరు వెరగ కుదానూ ఉండకు సృష్టిజరగకుండా ఆగిపోనా పోదు. ఎవరికివారు ఆడపిల్ల వద్దనుకుంటే ఇక వుపేదెవరికి? ఎడుటో ఈ తరతమ భేదం తమ కార్యలు పిల్లలు ఆడవాళ్ళన్నవిషయం మరిచి పోతారు కాలోలు ఏ చెస్తా? ప్రతి వ్యక్తి ఈ సూర్యరావలసిందే గాకపోతే ఏమో పార్టీలో పిశేషాలు పిన్న లలిత అలోచిస్తూ పడుకుంది అ రాత్రి.

అలా అక్కయ్య [illegible]

"కాదా! ఏమిటి అలోచిస్తున్నావే? అదిగో కాఫీతీసుకో" లలిత పిలుపుతో తేరుకున్నాడు రామం

కిగురుచేలి అయ్యో పైమయిపోయి దేగబగబా కాఫీగి చెప్పుకునుకుని బయలేరాడు.

* * * *

తనకోసం ఎవరో వచ్చారని తెలియగానే అఫీసుపైలు మూసివేసి వచ్చాడు. రామం లలిత నిలబడివుంది.

కాదా! అక్కయ్యని హాస్పటల్ లో చేర్చాలట అత్తయ్య కొందరగారమ్మాది

రామం మొఖం కళకళ లాడింది. అంతలో కంగారులో మలినమయింది.

"ఇదో ఇప్పుడే వస్తున్నాను. నువ్వు పద. నే సైకిల్ మీద వస్తాను"అఫీసరుని అడిగి వచ్చేశాడు రామం.

నర్సింగ్ హోమ్స్‌టలకి తీసుకళ్ళాడు. లేడీ డాక్టరు వచ్చి చూసి ఇంజక్షన్ ఇచ్చి వెళ్ళింది. నర్సుగారు నర్సింగ్ లోపలికి తీసుకెళ్ళిపోయారు. సీతమ్మకూడా లోపలికి వెళ్ళింది

ఇంకో మూడు గంటలలో పురుడు రావచ్చు నంటున్నారు. నువ్వు భోంచేసిరా. లలిత ఇంట్లో ఉందిగా" సీతమ్మ వచ్చి చెప్పింది

ఎచినంత వేగంగా బయలుదేరాడు రామం.

"లలితా! వాళ్ళు రాత్రి అబ్బాయి పుట్టేటట్టుగా కలవచ్చింది. గుర్తుచుకో మన వంతెం మళ్ళీ హాస్పటల్ కి బయలు దేరాడు రామం.

"కలలు కలలే అబ్బాయి లేదూ, రుబ్బురాయీలేదూ, అమ్మాయి పుడుతుంది" ఇంకో మూడు గంటల్లో తెలుస్తుందిగా"

లలితకూడా తలుపుకి తాళంవేసి వచ్చింది

నర్సోజ నొప్పులతో మెలికలు తిరిగి పోతోంది. జుట్టంతా రేగిపోయింది. ఎడుటి బాళ్ళను గమనించే స్థితిలో లేదు. సీతమ్మ పట్టుకోలేక అవస్థపడుతోంది.

నర్సోజ భాధను చూసేసరికి రామం కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి బయట కొచ్చేసి కూర్చున్నాడు. ఆడదై పాటుగానైతే పాటుకి ఎంత కష్టం? తల్లి కొక గండం. ఇంత కష్టపడి కన్నా ఎవరు ఎట్లా తయారవుతారో!అబ్బాయి అమ్మాయిలలో ఎవరా అని మరచి పోయాడు రామం. ఎవరో ఒకరు తొందరగా పుడితే బాగుండు. దైవానికి నమస్కరిస్తూనే ఉన్నాడు.

కొద్దిసేపు కూర్చుని హాస్పటల్ కి మళ్ళీ వచ్చాడు.

"మీరు లోపలికి వెళ్ళకూడదండీ. ఇక్కడ కూర్చోండి" నర్సు అడ్డగించింది లలిత అక్కడే కూర్చుని ఉంది. భయోద్వేగాలతో మాట్లాడలేకపోయింది. మౌనంగా తనకూడా అక్కడే కూర్చున్నాడు.

మొదటివాడు మొగపిలాడయితే పెద్ద కాలంలో చేతికివస్తాడు. ఈ ఆడపిల్లలతోలాభంలేదు. ఒకకుటుంబపు అ